క్లుప్తంగా

మంత్రి సురేష్‌ను కలిసిన ఏపీపీ నాయక్



మంత్రి సురేష్‌ను సన్మానిస్తున్న నాయక్

మార్కాపురం: మార్కాపురంలోని ఆరో అదనపు జిల్లా న్యాయస్థానం ఏపీపీగా నియమితులైన ఆర్.బాలునాయక్ ఆదివారం మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ప్రజలకు సకాలంలో న్యాయం అందించాలని ఏపీపీకి మంత్రి సూచించారు. కార్యక్రమంలో న్యాయవాది వెంకటేశ్వరరెడ్డితోపాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎర్రపల్లెలో పర్యటించిన మాజీ ఎంపీ మేకపాటి



కొమరోలు : రాజమోహన్‌రెడ్డి స్వాగతిస్తున్న నాయకులు

కొమరోలు: మండలంలోని ఎర్రపల్లె గ్రామంలో నెల్లూరు మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఆదివారం పర్యటించారు. ఈసందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకులు కామూరి రమణరెడ్డి మేకపాటి రాజమోహన్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కొద్దిసేపు తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. బేస్తవారపేట ఎంపీపీ ఓసూరా రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు అక్కిపుల్లా రెడ్డి, రామనారాయణరెడ్డి పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కొండారెడ్డికి ఆత్మీయ సన్మానం



కేపీ కొండారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

తర్లుపాడు: మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలో ఆదివారం నిర్వహించిన వైఎస్సార్ సీపీ నేతల ఆత్మీయ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి హాజరయ్యారు. గ్రామ నాయకులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రాజకీయ సిఫార్సులు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తుండటంపై ప్రజలంతా సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం కేపీ కొండారెడ్డిని స్థానిక నాయకులు కొండారెడ్డి, సర్పంచ్ శిఖామణి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, అక్కాలు తదితరులు సన్మానించారు.

రాజన్న భోజనశాల సందర్శన



రాజన్న భోజన శాలను సందర్శించిన మేకపాటి

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కామూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహిస్తున్న రాజన్న భోజనశాలను మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఆదివారం సందర్శించారు. మేకపాటి రాజమోహన్‌రెడ్డి సొంత పని నిమిత్తం వచ్చిన సందర్భంగా ఆయన రాజన్న భోజన శాలను పరిశీలించి కామూరి రమణారెడ్డి పేద ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రయత్నించాలని కోరారు. వైఎస్సార్ సీపీ నాయకులు కామూరి రమణారెడ్డి, అక్కిపుల్లారెడ్డి, రాంనారాయణరెడ్డి ఉన్నారు.

600 మందికి వైద్య పరీక్షలు



పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ బ్రహ్మానందరెడ్డి

కొమరోలు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గిద్దలూరుకు చెందిన డాక్టర్ బ్రహ్మానందరెడ్డి వైద్యశాల ఆధ్వర్యంలో డాక్టర్ బ్రహ్మానందరెడ్డి ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 600 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లుగా డాక్టర్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

నేలకొరిగిన చెట్లు

గిద్దలూరు రూరల్: మండల కేంద్రం గిద్దలూరులో ఆదివారం మధ్యాహ్నం వాతావరణంలో ఒక్క సారిగా మార్పులు వచ్చి ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా గిద్దలూరు నంద్యాల రోడ్డులోని ఎంపీడీఓ కార్యాలయం సమీపంలో పెద్ద చెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. దీంతో నంద్యాల నుంచి గిద్దలూరు వైపుగా వచ్చే వాహనదారులు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి. పోలీసులు చెట్టును తొలగింపు చర్యలు చేపట్టారు. పలు ప్రాంతంలో అక్కడక్కడా చెట్లు నేలకొరిగాయి.

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నెల పొంగళ్లు



అలంకరించిన గుంటి గంగా భవాని అమ్మవారు



చంద్రవాహనంపై భక్తులకు దర్శనం ఇస్తున్న వేణుగోపాలుడు



ప్రత్యేక అలంకరణలో కోటా సత్యమాంబదేవి



అలంకరించిన అమ్మవారు



ప్రత్యేక అలంకారంలో పోలేరమ్మ తల్లి

తాళ్లూరు: శివరామపురం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో గుంటి గంగా భవాని అమ్మవారికి ఆదివారం నెల పొంగళ్లను సమర్పించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా పొంగళ్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అన్నదానం నిర్వహించారు. మాజీ ఎంపీపీ పోశం మధుసూదన రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఎల్‌జీ వెంకటేశ్వర రెడ్డి, పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జక్కుల రామక్రిష్ణ, శివరామపురం సర్పంచ్ బొడ్డు రాములు, దోసకాయపాడు సర్పంచి కె.ఎస్ వెంకట రామిరెడ్డి, ఎంపీటీసీలు అనపర్తి చిన పుల్లమ్మ, యామర్తి ప్రభుదాస్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆలోకం హరిబాబు, శీలం వెంకట రెడ్డి, నారిపెద్ది క్రిష్ణారావు, మన్నం వేణు, మన్నం వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి కాశిరెడ్డి, ఉప్పలపాటి బ్రహ్మయ్య, మాజీ ఏఎంసీ డైరెక్టర్ గుజ్జుల యోగిరెడ్డి స్వాగతం పలికారు.

తాళ్లూరు: కొత్తపాలెం వైఎస్సార్‌సీపీ మద్దిశెట్టి యూత్ ఆధ్వర్యంలో గుంటి గంగా భవాని అమ్మవారికి పొంగళ్లు సమర్పించారు. జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి, గ్రామ నాయకులు ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు.

తాళ్లూరు: దారం వారి పాలెంలో పోలేరమ్మ కొలుపులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు అమ్మవారికి నైవేద్యాలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. బంధుమిత్రుల రాకతో గ్రామంలో పండగ వాతారణం నెలకొన్నది. ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి, వైస్ ఎంపీపీలు ఐ. వెంకటేశ్వర రెడ్డి, ఎంఎస్‌పీ నాగార్జున రెడ్డి, కోఆప్షన్‌మెంబర్ కరిముల్లా, సర్పంచ్‌లు వెంకటేశ్వర రెడ్డి, వలి, పీఏస్ శ్రీకాంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్ మంచాల వలసా రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ రమణా రెడ్డి, ఎంపీటీసీలు, పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ అన్నదానం ఏర్పాటు చేశారు.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమపూజలు, అఖండహారతి పూజలు చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

చంద్రవాహనంపై వేణుగోపాలుడి గ్రామోత్సవం

యర్రగొండపాలెం: స్థానిక రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం చంద్రవాహనం, రాత్రి శేషవానంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ మేరకు స్వామివారిని గ్రామోత్సవం నిర్వహించారు. దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ యక్కలి భాగ్యారావు పాల్గొన్నారు.

గుంటి గంగా భవానికి విశేష పూజలు

తాళ్లూరు: జిల్లాలో ప్రసిద్ధి చెందిన గుంటి గంగా భవాని అమ్మవారికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. పూజారులు విజయలక్ష్మి, ప్రకాశరావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అమ్మవారికి భక్తులు ఆరు చీరలు బహూకరించారు. ఆలయానికి రూ. 13,064 ఆదాయం వచ్చినట్లు ఆర్‌పీ శ్రీనివాసరావు తెలిపారు. సౌకర్యాలను ఈఓ భాస్కర్ రెడ్డి పర్యవేక్షించారు.

వైభవంగా సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ

ముండ్లమూరు: మండలంలోని ఉమామహేశ్వరపురంలో ఆదివారం సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు ఐక్యంగా నూతన ఆలయ నిర్మాణం, ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 6. 58 నిమిషాలకు యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ, శిఖర ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, బింబ కళాన్యాసం, గోదర్శనము, మహోదనము, బలి ప్రదానములు, పూర్ణాహుతి, కుంభాభిషేకము, సర్వదర్శనము, శాంతి కళ్యాణము, ఆశీర్వచనము, శ్రేయఃసంపాదనములు నిర్వహించారు.

జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పూజలు

శ్రీసీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి వేద పండితులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానం పలికారు.

మద్దిశెట్టి రవీంద్ర ప్రత్యేక పూజలు

దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి రవీంద్ర విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి ఆహ్వానం పలికారు.

వేడుకగా శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు

కొనకనమిట్ల: మండల కేంద్రం కొనకనమిట్ల సమీపంలోని రామదూత క్షేత్రంలో 11వ శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. రామదూత క్షేత్ర నిర్వాహకులు, వేదపండితుడు అకలంకం వెంకటరామకృష్ణాచార్యులు ఆధ్వర్యంలో హోమాలు, అభిషేకాలు, అర్చనలు, శ్రీలక్ష్మీనారాయణ స్వామి కల్యాణం నిర్వహించారు. ఉభయదాతలుగా యక్కంటి తిరుపతిరెడ్డి, చిన్నమ్మి, గొలమారి విష్ణువర్ధన్‌రెడ్డి, రత్నకుమారి దంపతులు వ్యవహరించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి, అన్నదానం నిర్వహించారు. 14వ తేదీ వరకు సప్తాహ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ

రామదూత క్షేత్రంలోని ఆలయాల్లో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సూరవరపు పెదవెంకటరెడ్డి ఉన్నారు.

పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

మార్కాపురం టౌన్: పట్టణ శివారులోని అల్లూరి పోలేరమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ఆలయ అర్చకుడు వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చన, అభిషేకాలు, పూజలు చేశారు. భక్తులు పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఏర్పాట్లను ఈఓ చెన్నకేశవరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.



రామదూత క్షేత్రంలో ఎమ్మెల్యే, నాయకులు



ముండ్లమూరు: పూజలు చేస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి



శివరామపురంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లికి స్వాగతం పలుకుతున్న నాయకులు



శివరామపురంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌కు అభివాదం తెలుపుతున్న మహిళలు



ముండ్లమూరు: పూజలు చేస్తున్న మద్దిశెట్టి రవీంద్ర



గుంటి గంగ వద్ద మొక్కులు చెల్లిస్తున్న జెడ్పీటీసీ, కొత్తపాలెం నాయకులు, కార్యకర్తలు

పదిలో సత్తాచాటిన విద్యార్థులకు అభినందనలు



దర్శి: ఊరిబిండి అజయ్ జస్వంత్‌కు కేక్ తినిపిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ



మాధవీలత, 554 మార్కులు



తేజస్విని, 567 మార్కులు



వైపాలెంలో విద్యార్థికి స్వీట్లు తినిపిస్తున్న ఎంఈవో ఆంజనేయులు



కురిచేడు: విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

యర్రగొండపాలెం: పబ్లిక్ పరీక్షల్లో సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థును ఎంఈవో పి.ఆంజనేయులు అభినందించారు. ఆదివారం ఆయన విద్యార్థుల గృహాల వద్దకు వెళ్లి వారికి స్వీట్లు తినిపించి అభినందించారు. మండలంలో మొదటి 3ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 5116లు ప్రకారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ చేతులమీదుగా ఇప్పిస్తామని ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన హర్షిత దేవరాయ 576 మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలిచింది. ఏపీటీడబ్ల్యూఆర్ స్కూల్ విద్యార్థి బాణావత్ అశోక్‌నాయక్ 568, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు షేక్ ఆరీఫ్ 567. షేక్ ఆసిఫా తబస్సుం 567, ఎల్.గౌతమ్ కృష్ణ 565, బి.యశ్వంత్ నాయక్ 563, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన షేక్ తహసిన్ 562, అమానిగుడిపాడుకు చెందిన పుచ్చకాయల గౌతమి 537, కొలుకులకు చెందిన విద్యార్థిని రాజ త్రిపురేశ్వరి 536, గంజివారిపల్లె విద్యార్థి ఎస్.గోపిరెడ్డి 533 మార్కులు సాధించి తమ సత్తా చాటారు.

అజయ్‌కు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అభినందన

దర్శి: పదిలో 597 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన ఊరిబిండి అజయ్ జస్వంత్‌కు జిల్లా పరిషత్ చైర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలు అభినందనలు తెలిపారు. కేక్ కట్ చేసి విద్యార్థికి తినిపించారు. అజయ్ ఆదర్శంగా తీసుకుని మంచి మార్కులతో రాణించాలని అన్నారు. కిజీజీ పాఠశాల డైరెక్టర్ రమణారెడ్డి పాల్గొన్నారు.

త్రిపురాంతకం: గణపవరం ఏపీఆర్ స్కూల్ విద్యార్థులు 98.5 శాతం పాసయ్యారు. ఏపీఆర్‌ఎస్ విద్యార్థి దండెబోయిన బాజి 590 మార్కులు, బీవీ నాగరాజు 589, పి. బాలగోపాల్ 588 మార్కులు సాధించారు. 67 మందిలో 63 మంది ఫస్ట్ క్లాస్ సాధించగా, 3 సెకండ్ క్లాస్‌లో పాస్ అయ్యారు. మండలంలోని కంకణాలపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు 90 శాతం ఉత్తీర్ణత సాధించగ గౌతమ్ కృష్ణ 544 అత్యధిక మార్కులు సాధించారు. త్రిపురాంతకం జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని శ్రీజ 575 మార్కులు సాధించింది. మేడపి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన శివ నందిని 567 మార్కులు సాధించింది. దూపాడు ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌కు చెందిన విద్యార్థిని భవాని 549 మార్కులు సాధించారు. గొల్లపల్లి జెడ్పీ హైస్కూల్ విద్యార్థి 526 మార్కులు సాధించారు.

కురిచేడు: మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బోధనంపాడు పదో తరగతి విద్యార్థులు 87.8 శాతం ఉత్తీర్ణత సాధించి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బెస్ట్ అనిపించారు. అంతే కాకుండా 576 మార్కులు సాధించి కనమల భాను ప్రసాద్ మొదటి స్థానంలో నిలిచాడు. మండలంలో మొత్తం ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వాటిల్లో అత్యధికంగా బోధనంపాడు పాఠశాల విద్యార్థులు 87.8 శాతం ఉత్తీర్ణత సాధించారు. 49 మంది విద్యార్థులు హాజరు కాగా 42 మంది ఉత్తీర్ణత సాధించారు. స్థానిక బాలికోన్నత పాఠశాల విద్యార్థులు 82.6% ఉత్తీర్ణత సాధించారు. సుంకర అంజలి 574 మార్కులతో స్కూలు ఫస్టు సాధించింది. కల్లూరు విద్యార్థులు 82% ఉత్తీర్ణత సాధించి ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు 80.3% ఉత్తీర్ణత సాధించారు.

ప్రతిభ చాటిన చంద్రకళ

తాళ్లూరు: లక్కవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన బొల్లా చంద్రకళ (555) మార్కులు సాధించి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి స్థానంలో నిలచి ప్రతిభ చాటినది. పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చి ఐదు విద్యాసంవత్సరాలు కాగా చంద్రకళ ఐదు విద్యాసంవత్సరాలలో విద్యార్థుల కంటే అత్యధిక మార్కులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు తెలిపారు. విద్యార్థిని ఎంఈఓ జి. సుబ్బయ్య, ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

టెన్త్ ఫలితాల్లో బాలికల సత్తా

తర్లుపాడు/కొనకనమిట్ల: పదో తరగతి ఫలితాల్లో చెన్నారెడ్డిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.మాధవీలత 554 మార్కులు సాధించి తర్లుపాడు మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. బాలిక తండ్రి పెద్ద సత్యనారాయణరెడ్డి బేల్దారి మేస్త్రీ కాగా, తల్లి రమాదేవి గృహిణి. ఎంఈఓ డి.సుజాత, హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు, స్నేహితులు మాధవీలతను అభినందించారు.

గొట్లగట్టు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఉప్పుటూరి వెంకట తేజస్విని టెన్త్ ఫలితాల్లో 567 మార్కులు సాధించి కొనకనమిట్ల మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. బాలిక తండ్రి వెంకటేశ్వర్లు గ్రామ సచివాలయంలో లైన్‌మన్ కాగా, తల్లి అంజలి గృహిణి. తేజస్వినిని పాఠశాల హెచ్‌ఎం వీరాస్వామి, ఉపాధ్యాయులు అభినందించారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. పలువురికి గాయాలు

ముండ్లమూరు: మండలంలోని శంకరాపురం వద్ద దర్శి – అద్దంకి ప్రధాన రహదారిలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీ కొనడంతో పలువురికి గాయాలయ్యాయి. ఆదివారం రాత్రి అద్దంకి కి చెందిన అనిల్‌కుమార్, బ్రహ్మయ్యలు ద్విచక్ర వాహనంపై ముండ్లమూరు వెళ్లి పనులు చూసుకొని తిరిగి అద్దంకి వెళ్తున్నారు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న మరొక ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఐదుగురికి గాయాలయ్యాయి. హేమలత, ఓబులరెడ్డి, సుబ్బరామిరెడ్డిలను 108 వాహనంలో దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



గాయాలు పాలైన అనిల్‌కుమార్

150 మందికి దుస్తులు పంపిణీ



పేదలకు దుస్తులు అందజేస్తున్న దాతలు

మార్కాపురం: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆదివారం పేద ఆర్యవైశ్య మహిళలు, పురుషులకు చీరలు, పంచెలు, తువ్వాళ్లను అధ్యక్ష కార్యదర్శులు దేవిశెట్టి రామశేఖర్, పెరుమాళ్ల కోటిమోహన్ అందజేశారు. వాసవి జయంతి సందర్భంగా సుమారు 150 మందికి దుస్తులు అందజేసినట్లు దాతలు తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సూర్య వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉటుకూరి మధుసూదన్‌రావు, అన్నదాన కమిటీ కన్వీనర్ సీహెచ్ లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అ 'పూర్వ' కలయిక

తాళ్లూరు: బొద్దికూరపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో తమ భవితకు పునాది వేసిన సంఘటనలను అందుకు కారణమైన గురువులకు గుర్తు చేసుకున్నారు. ఆదివారం 24 సంవత్సరాల తర్వాత కొత్తపట్నం బీచ్‌లో కలుసుకున్నారు. గురువులైన రమణయ్య, అంజి రెడ్డిలను సత్కరించారు. కేవీడి ప్రసాద్, తిరుపతయ్య, సుబ్బారావు పాల్గొన్నారు.

250 మంది మాజీ సైనికులకు వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

మార్కాపురం: మార్కాపురంలోని మాజీ సైనికుల సంఘం జై జవాన్, ఎక్స్ సర్వీస్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరంలో ఒంగోలు రమేష్ సంఘమిత్ర ఆస్పత్రి డాక్టర్లు 250 మందికి పరీక్షలు చేశారు. ఆర్థోపెడిక్, న్యూరో, యూరాలజీ, పల్మనాలజీ, ఎమర్జెన్సీ, గైనకాలజీ, ఫెర్టిలిటీ వైద్య నిపుణులు పరీక్షలు చేసినట్లు సంఘ అధ్యక్ష కార్యదర్శులు హరినారాయణరెడ్డి, శేషసాయి, రామకృష్ణ పేర్కొన్నారు.

150 మందికి అన్నదానం



భోజనం ప్యాకెట్లు అందిస్తున్న లెక్చరర్ వెంకటేశ్వర్లు

మార్కాపురం: పట్టణంలో వివిధ ప్రాంతాల్లో అనాథలు 150 మందికి మార్కాపురం ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు, విశ్రాంత లెక్చరర్ ఎస్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భోజనం ప్యాకెట్లు అందించారు. గత ఏడాది కాలంగా సమాజ సేవలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు దాత తెలిపారు. రోజూ 30 నుంచి 40 మందికి భోజనం అందిస్తున్నట్లు చెప్పారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

యర్రగొండపాలెం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం జరుగుతుందని ఎంపీడీవో ఎం.రంగసుబ్బరాయుడు తెలిపారు. స్థానిక సచివాలయం–2 పరిధిలో సాయంత్రం 4 గంటలకు జరిగే కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది తగు సమాచారంతో పాల్గొనాలని ఆదేశించారు.

నేడు 98 డీఎస్సీ ఉపాధ్యాయుల కార్యవర్గ సమావేశం

బేస్తవారిపేట: ఒంగోలులో 98 డీఎస్సీకి ఇటీవల ఎంపికైన ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం సోమవారం నిర్వహించడం జరుగుతుందని 1998 డీఎస్సీ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు మోర్తాల బాలిరెడ్డి తెలిపారు. జిల్లా కార్యవర్గం ఎన్నికలు, పలు సమస్యలపై, భవిష్యత్ కార్యచరణపై చర్చించడం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర ప్రతినిధులు బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కన్వీనర్ పురుషోత్తం హాజరవుతారన్నారు. సమావేశానికి జిల్లాలో 98 డీఎస్సీ కింద ఈ మధ్యకాలంలో ఎంపికైన ఉపాధ్యాయులు తప్పక హాజరు కావాలని కోరారు.

15న అరుణాచలానికి ప్రత్యేక బస్సు

మార్కాపురం టౌన్: అరుణాచల పుణ్యక్షేత్రానికి మార్కాపురం ఆర్టీసీ డిపో ద్వారా ఈ నెల 15న ప్రత్యేక బస్సు సర్వీస్ ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ఏఎస్ నరసింహులు తెలిపారు. 15వ తేదీ రాత్రి 9 గంటలకు మార్కాపురం నుంచి బయల్దేరి కానిపాకం, తిరుత్తణి, కంచి మీదుగా అరుణాచలం వెళ్తుందని, గిరి ప్రదక్షిణ అనంతరం 17వ తేదీ బయల్దేరి గోల్డెన్ టెంపుల్ దర్శనం తర్వాత మార్కాపురం చేరుకుంటుందని వివరించారు. చార్జీ రూ.2500గా నిర్ణయించినట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

విద్యార్థుల మేదస్సు దేశానికి ఉపయోగం

మార్కాపురం టౌన్: విద్యార్థుల మేదస్సు దేశాభివృద్ధికి ఉపయోగపడాలని ఇందిర ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, తర్లుపాడు జెడ్పీటీసీ వెన్నా ఇందిర పేర్కొన్నారు. ఆదివారం కళాశాలలోని డిప్లమో విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డిప్లమో విద్యార్థులకు వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, ఉన్నత చదువులు కూడా చదవచ్చన్నారు. సాంకేతికంగా వస్తున్న మార్పులను విద్యార్థులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. అనంతరం వెన్నా దంపతులను విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషా ఈశ్వరన్, ఏఓ రవీంద్రబాబు, హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెన్నా హనుమారెడ్డి

సర్పంచ్ ఆత్మహత్య

దర్శి: మండలంలోని రామచంద్రపురం గ్రామ సర్పంచ్ బాదం ధనలక్ష్మి ఆదివారం సాయంత్రం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నట్లు తెలుస్తోంది. ధనలక్ష్మి మృతితో ఆమె కుటుంబ సభ్యులు ,గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఆమె కుమారుడు,కుమార్తె ఉద్యోగాలు చేస్తున్నారు. ధనలక్ష్మి మృతికి గల కారణాలు తెలియరాలేదు.